28.8.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 35 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 18


# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి


**జమీన్‌రైతు**

**టౌన్ చందాదారులకు మనవి**

నెల్లూరు టౌన్‌లో జమీన్‌రైతు పత్రిక పంపిణీ ఇంతకు ముందు మాదిరి పోస్ట్‌లో కాకుండా, డెలివరీ బాయిస్ ద్వారా జరుగుతోంది. చిరునామాలు కనుక్కోవడం కష్టంతో కూడుకున్నది. అందువల్ల ఒకటి రెండు రోజులు ఆలస్యం జరుగవచ్చు. పత్రిక చేరకుంటే మా కార్యాలయానికి మీ చందా నంబరు, చిరునామా, డోర్‌నంబర్, వీధిపేరు, ఇతర వివరాలు తెల్పి సహకరించండి. సక్రమంగా చేర్చేట్లు చూడగలము. రెండు, మూడు వారాలు మీకు కలుగు ఈ అసౌకర్యానికి మన్నించండి.

మేనేజరు, జమీన్‌రైతు, నెల్లూరు 524 001

# రెండున్నర వేల ఎకరాల భూకుంభకోణంపై

# కన్నెర్రజేసిన కలెక్టర్

## రొయ్యలగుంటలు పూడ్చివేతకు, పట్టాల రద్దుకు ఆదేశాలు

## ఆర్.డి.ఓ., ఎమ్మార్వోలకు చీవాట్లు - ముడుపులకు తూట్లు

రెండున్నర వేల ఎకరాల సర్కార్ బంజరు భూముల అక్రమ పంపకాల కథ అడ్డం తిరిగింది. మనుబోలు మండలంలోని కట్టువపల్లి, కొలనుకుదురు తదితర గ్రామాల్లోని సర్కార్ బంజరు భూముల్ని డబ్బు దండుకొని పందారం చేస్తున్నారన్న జమీన్‌రైతు వార్త కలెక్టర్‌ను కదిలించింది. ఈ భూముల అక్రమ పందారానికి రాపూరు ఎంఎల్ఎ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి తెర వెనుక సూత్రధారిగా, గూడూరు ఆర్‌డిఓ, మనుబోలు ఎమ్మార్వోలు పాత్రధారులుగా వ్యవహరిస్తున్నారన్న విషయమై కలెక్టర్ శ్రీలక్ష్మి స్వయంగా విచారణ జరిపి కుంభకోణానికి అడ్డుకట్ట వేశారు. పొలాల పందారం పేరుతో ఏడున్నర కోట్ల రూపాయల అక్రమార్జనకు బ్రేకు వేశారు. ఈ నెల 21తేది శుక్రవారం నాడు గూడూరులో కుటుంబ నియంత్రణపై జరిగిన ఒక సదస్సుకు హాజరైన కలెక్టర్, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నేరుగా ఆర్‌డిఓ కార్యాలయాని కొచ్చి జమీన్‌రైతు వార్తపై



కూపీలాగింది. కలెక్టర్ వేస్తున్న ప్రశ్నలకు ఆర్‌డిఓ, ఎమ్మార్వోలు జవాబు చెప్పలేక తిక, మక పడిపోయారు. అధికార పార్టీ నాయకులకు దాసోహమంటూ, నాలుగు చిల్లర డబ్బుల కోసం కక్కుర్తిపడి బంజర్లను ధనికుల పరంచేసిన అధికారులను కలెక్టర్ ఎడాపెడా వాయించేశారు. ఒక దశలో కలెక్టర్, కలకత్తా కాళిక మాదిరి తయారై అధికారులపై నిప్పులు చెరిగింది. చదువుకున్నందుకు, ప్రజల డబ్బుతో ప్రభుత్వోద్యోగం చేస్తున్నందుకు ఇంగిత జ్ఞానంతో వ్యవహరించమని దులపరించేసింది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు సర్కార్ బంజర్‌ల పంపిణీలో అధికారుల అవినీతిపై 'పోస్టుమార్టం' చేసిన కలెక్టర్, అదేరోజు రాత్రికల్లా, కొలనుకుదురులో రొయ్యల గుంటలుగా మార్చిన బంజర్లను బుల్‌డోజర్లతో పూడ్పించమని ఆదేశించి, నెల్లూరు బయలుదేరి వెళ్లారు. కలెక్టర్ ఆగ్రహంతో, నిలువెల్లా వణికిపోయి, చెమటలు పట్టడంతో, ఆర్‌డిఓ, ఎమ్మార్వోలు ఆదరాబదరా నెల్లూరు వచ్చి, రాత్రికి రాత్రే ఒక జెసిబిని కాంట్రాక్టుకు తీసుకొని అదేరోజు రాత్రి తొమ్మిది గంటలకు కొలనుకుదురుకు పోయి రాత్రంతా పడిగాపులు కాసి మరుసటి రోజు సాయంత్రం కల్లా 18 ఎకరాలు రొయ్యల గుంటల కట్టలు తెగ్గొట్టించి పూడ్పించేశారు. బంజరు భూములను ఎవరెవరికి పట్టాలుగా ఇచ్చారో సమగ్ర

తరువాయి 6వ పేజీలో

# 'గంగ' కాలువకు మళ్లీ గండ్లు

## ఇంజనీర్ల వల్లంతా అవినీతి పుండ్లు

తెలుగు గంగ కాలువ ద్వారా మద్రాసుకు నిర్ణయించిన ప్రకారం నీళ్లు చేరడం లేదు. కండలేరు - పూండి కాలువ పని లోపభూయిష్టంగా ఉండటంతో కండలేరు రిజర్వాయర్ నుంచి విడుదల చేసిన నీటిలో నగం కూడా పూండి రిజర్వాయర్‌కు చేరడం లేదు. ఇంజనీర్ల కక్కుర్తి, కాంట్రాక్టర్ల అవినీతి కారణంగా తెలుగు గంగ అక్రమార్జనపరులకు అన్నపూర్ణగా మారిపోయింది. గత నెల 15తేది కండలేరు - పూండి కాలువకు నీరు వదిలారు. మొదట 150 క్యూసెక్కుల చొప్పున వదిలి, ఆ తర్వాత నీటి విడుదల పరిమాణాన్ని 400 క్యూసెక్కులకు పెంచారు. అయితే మద్రాసులోని పూండి రిజర్వాయర్ వద్దకు చేరేటప్పటికి 207 క్యూసెక్కుల నీరే మిగులుతోంది. కండలేరు - పూండి కాలువలోని 118.1 కిలోమీటర్ నుంచి 122.55 కిలోమీటరు వరకు కాలువ నిర్మాణం సరిగాలేక నీరు లీకయి పోతుందని అందువల్లనే నిర్ణయించిన పరిమాణంలో నీరు పూండి రిజర్వాయర్‌కు చేరటంలేదని అధికారులు ప్రకటించారు. దాదాపు 200 క్యూసెక్కుల నీరు వృధాగా పోతోంది. ప్రస్తుతం నీరు లీకయి పోతున్న ప్రాంతంలోనే 1996లో కాలువ నీరు వదిలినప్పుడు కట్టతెగి పోయి చుట్టుప్రక్కల ఆరు గ్రామాలు ముంపునకు

తరువాయి 6వ పేజీలో


LOAN MELA

MARUTI

Booking of ZEN-D (Diesel) Cars started

ZEN-D is Displayed in our Show Room

Rush Up!

MARUTI 800 (A/c & Standard)

OMNI, ZEN-VX & ESTEEM

☞ Immediate / Early Delivery

☞ Spot Finance

☞ Attractive Finance Charges

For details contact :
Managing Director

BHARGAVI AUTOMOBILES PVT. LTD.

Authorised Maruti Dealers for Sales, Service and Spares

25/11/97, Industrial Estate, A.K.Nagar, Nellore-4. A.P.

Phones :333336, 333337, 333338, Fax : 333339.



27.8.98న శుభారంభమైనది!

బెంగుళూరు (RR) వారి పర్యవేక్షణలో

RR

RED FORT

MULTY CUISINE A/C RESTAURANT

Invitation Discount 10%

రాధా థియేటర్ ఎదురుగా, జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు. ☎ 321717

# నన్ను తిడుతున్నా పట్టించుకోరేం?

జిల్లాలో జన్మభూమి పనులపై పత్రికల్లో వస్తున్న విమర్శలను తెలుగుదేశం నాయకులెవరూ ఖండించక పోవడం పట్ల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెగ మథనపడి పోతున్నారు. గురువారం జరిగిన జిల్లా తెలుగుదేశం సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జన్మభూమి పనులపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని, ఖండించకపోతే, ప్రజలు నమ్మే ప్రమాదం ఉందని, అందువల్ల మండల స్థాయి నుంచి ఎక్కడికక్కడే ప్రకటనలు ఇవ్వమని ఆదేశించారు. ఇటీవల కాలంగా జమీన్‌రైతు పత్రికలో వస్తున్న వార్తలపై మంత్రి కస్సు బుస్సులాడారు. ముఖ్యులైన నాయకులపై దారుణమైన రీతిలో వార్తలు వెలువడుతుంటే ఖండించక పోవడం ఏం న్యాయమని ప్రతి వార్తా తాను హైదరాబాద్ నుంచి, నెల్లూరుకు వచ్చి వివరం ఇచ్చుకోవలసి ఉంటుందని అక్కసు వెళ్లగక్కారు.


ఒకసారి పత్రికలకు ప్రకటన ఇస్తే, ప్రచురించక పోతే, పట్టువదలని విక్రమార్కుల మాదిరి మళ్లీ, మళ్లీ ప్రకటనలు ఇవ్వండని, హిత బోధ చేశారు. చెయ్యి ఊపితే ఓట్లు రాలేందుకు ఎన్‌టిఆర్ లేరు, చంద్రబాబు చేసిన పనులు చెప్పి ఓట్ల అడగండని కోరారు.

చంద్రమోహన్‌రెడ్డి తన ప్రసంగంలో ఎక్కువ సేపు జమీన్‌రైతుపైనే యాష్ట పోయినట్టున్నాడు. సర్వేపల్లి కాలువ జన్మభూమి పనుల్లో అవినీతిని, ఎండగట్టామన్నది ఆయన బాధ. రైతుల కోసం పనులు చేయడం తప్పని ఎవరూ అనరు మంచిదే. కానీ ఆ పనులు అప్పగించిన తీరు, పనుల్లో నాణ్యత గురించి వివరణాత్మకంగా వార్తలు రాస్తే ఉలుకెందుకు? తన మీద పత్రికల్లో వచ్చే ఆరోపణలకు జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు వేనాటి మునిరెడ్డి వివరణ ఇవ్వడంగానీ, ఖండించడం గానీ చేయడం లేదన్నది చంద్రమోహన్‌రెడ్డి బాధ. జిల్లాలో పార్టీ పటిష్టతకు ఆయనెటూ పని చేయడం లేదు, కనిసం తనపై వచ్చె పత్రికా విమర్శలనైనా ఖండించక పోవడం పట్ల చంద్రమోహన్‌రెడ్డి తన సన్నిహితుల వద్ద వాపోతున్నారు. తెలుగుదేశం జిల్లా సమావేశంలో మంత్రి ప్రసంగంలో ఆవేదనంతా మండల పార్టీ నాయకులను అడ్డం పెట్టుకొని మునిరెడ్డి మీద వెళ్లగక్కిందే. *



కాపువీధి, సీమా సెంటర్లలో గణేశవిగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న ఆనం జయకుమార్‌రెడ్డి, దేగా నరసింహారెడ్డి, యం. వెంకయ్యనాయుడు, ఎస్వీ సి.వి. నరసయ్య, తదితరులు.


## స్వదేశాగమనం



మన నెల్లూరీయుడు, మాకు అత్యంత సన్నిహితుడు, మా మిత్రుడు

**కె. వెంకట్రామిరెడ్డి**

అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు

అమెరికా, కెనడా, దక్షిణ కొరియా దేశాలలో వాలీబాల్ పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశం తిరిగి వచ్చిన శుభసందర్భంగా మా హార్దిక స్వాగతం, సుస్వాగతం.

మేనేజిమెంట్ మరియు స్టాఫ్

**లేక్‌విల్లా ఆర్చెడ్స్ ప్రయివేట్ లిమిటెడ్**

హైదరాబాదు


## చిత్రసమీక్ష

9వ పేజీ తరువాయి

శ్రీరాములయ్యది గెలుపు అవుతుంది. గెలిచిన శ్రీరాములయ్య మీద పోతురాయుడు కొడుకు తిరుమల రాయుడు కక్ష కడతాడు. ఆ ఊళ్లోనే వున్న నర్సింహం (బ్రహ్మాజీ), కన్నప్ప (శ్రీహరి)ల మీద పాత కక్షలతో తిరుమల రాయుడు దెబ్బకొడతాడు. నర్సింహం, కన్నప్పలకు శ్రీరాములయ్య అండగా నిలుస్తాడు. ప్రజా విరోధిగా మితిమీరి పోతున్న తిరుమల రాయుడిని ప్రజలు మట్టుబెడతారు. శ్రీరాములయ్యే చంపి వుంటాడని తిరుమల రాయుడి తండ్రి పోతురాయుడు భావించి తన బంధువైన హోంమంత్రి ప్రమేయంతో శ్రీరాములయ్యను హత్యా నేరం క్రింద జైలుకు పంపుతాడు. జైల్లో శ్రీరాములయ్యకు, సత్యం (నందమూరి హరికృష్ణ) అనే ఉగ్రవాది పరిచయమవుతాడు. సత్యం ఉరికంబం ఎక్కబోతూ తన ఉద్యమానికి వారసుడివి కమ్మని శ్రీరాములయ్యను కోరుతాడు.

తిరుమల రాయుడు హత్యను నర్సింహం తన మీద వేసుకోవటంతో శ్రీరాములయ్యను జైలు నుంచి విడుదల చేస్తారు. సత్యం వారసుడుగా శ్రీరాములయ్య నక్సలైట్ల ఉద్యమాన్ని కొనసాగిస్తాడు. సత్యం భార్య అరుణక్క (రంజిత) శ్రీరాములయ్యకు అండగా నిలుస్తుంది. పోతురాయుడు, హోంమంత్రి సహాయంతో శ్రీరాములయ్య ఉగ్రవాది అన్న రంగు పులిమి ఆయన్ను చంపిస్తారు. అంతటితో ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చిన కథ పూర్తవుతుంది. ఆ తర్వాత శ్రీరాములయ్య కుమారుడు (మోహన్‌బాబు) ఉగ్రవాదిగా మారి దుర్మార్గులనంతా హతమార్చినట్టు చూపారు.

"ఎన్‌కౌంటర్" చిత్రంతో ఉద్యమ ధోరణిలో చిత్రాలు రూపొందించటం అలవరుచుకున్న దర్శకుడు ఎన్. శంకర్ ఈ చిత్రంలోనూ ఉద్యమాన్ని పటుత్వంగా నడిపాడు. ఆది నుంచి అంతం వరకు చిత్రాన్ని ఆసక్తికరంగా చూపాడు. సత్యం, శ్రీరాములయ్య పాత్రల్లో ఆదర్శాన్ని బాగా రంగరించాడు. ఉగ్రవాదానికి దర్పణంగా నిలిపాడు ఈ చిత్రాన్ని.

శ్రీరాములయ్యగా మోహన్‌బాబు మంచి దమ్ముతో, ఆత్మస్థయిర్యంతో, ఆ పాత్ర పరిధిని, పరిమితిని దృష్టిలో వుంచుకొని విలక్షణంగా నటించాడు. సత్యం పాత్రలో నందమూరి హరికృష్ణ అన్యాయాలు, అక్రమాలపై కళ్లు ఉరిమి నిప్పులు చెరిగాడు, కంఠం విప్పి పిడుగులు కురిపించాడు. సీతమ్మగా సౌందర్య బాగా నటించింది. మిగతా వారంతా చక్కగా నటించారు.

ఏ.యస్.ఆర్. స్వామి ఛాయాగ్రహణం ప్రశంసనీయం. వందేమాతరం శ్రీనివాస్ నేపథ్య సంగీతం మెరుగ్గా వుంది. *

## జిల్లావార్తలు

7వ పేజీ తరువాయి

కల్పిస్తున్నట్లు ఛైర్మన్ చెబుతూ దీనివల్ల ఈ ప్రాంతీయుల సొమ్ముకు భద్రత కలుగుతుందన్నారు. 7వ పేజీ తరువాయి *

## ముస్లింల

7వ పేజీ తరువాయి

గొడ్డేరువాగు ప్రక్కన సారా కాస్తున్న బట్టీలను ధ్వంసం చేశారు. వచ్చే నెలలో పోలేరమ్మ జాతర జరుగు తుంతడం వల్ల ముందు జాగ్రత్తగా తామున్నామని చెప్పేందుకు ప్రైవేట్ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఎప్పుడూ నాటు సారా కాగుతుండే కొండక్రింద పల్లెల వైపు వెళ్లేందుకు పోలీసులకు ధైర్యం చాలడం లేదో? *


SMILE CARE CENTRE

నెల్లూరు నగరంలో అత్యంత అధునాతన వైద్య పరికరాలతో 27.8.98న ప్రారంభించబడిన

# సాయికృష్ణ డెంటల్ క్లినిక్

(విజయమహల్ సెంటర్, నెల్లూరు)





దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ

మా మిత్రుడు

**డాక్టర్ వి. కరుణాకర్‌రెడ్డి,** ఎం.డి.ఎస్. గారికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

**కొండా మల్లికార్జునరెడ్డి**
నెల్లూరు

**నెల్లూరు వెంకటరెడ్డి**
నెల్లూరు


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore